క్లుప్తంగా

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



లింగంపేట(ఎల్లారెడ్డి) : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని షీటీమ్ కళాబృందం సభ్యులు శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు. షీటీం టోల్ నంబర్ 8712686094 సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఏఎస్సై రంగారావు, పాఠశాల ప్రత్యేకాధికారి వాసంతి, కళాబృందం సభ్యులు, పాల్గొన్నారు.

మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం



దోమకొండ : మండలంలోని సంఘమేశ్వర్ గ్రామానికి చెందిన కేదరి కళావతి జ్ఞాపకార్థం గ్రామ చావిడి వద్ద మినీ వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసినట్లు మాజీ సర్పంచ్ జెట్టబోయిన నరేశ్ తెలిపారు. కళావతికి చెందిన రూ.52వేలతో మినీ వాటర్‌ట్యాంక్‌తో పాటు పోశమ్మ గుడిలో ప్రారంభోత్సవ వేడుకలను జరుపాలని గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానించి పనులు చేశామన్నారు.

వర్షాలకు తగ్గట్టుగా సాగు చేయాలి



బీబీపేట : వర్షాలు ప్రస్తుతం సరిగ్గా పడకపోవడంతో పంటలు కూడా వర్షాలకు అనుగుణంగా రైతులు వేయాలని ఏఈవో రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు శేరిబీబీపేట గ్రామాల్లో పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటల్లో పురుగు సోగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

వాటర్‌బాటిల్స్ అందజేత



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని కిచ్చన్నపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 55 మంది విద్యార్థులకు ఉచితంగా బాక్సెట్స్, వాటర్‌బాటిల్స్ అందజేశారు. అక్కంపల్లి గ్రామానికి చెందిన గుండారం వెంకగౌడ్ పాఠశాలలోని విద్యార్థులకు బాటిల్స్, బాక్సెట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాల హెచ్‌ఎం నర్సింహారెడ్డి, టీచర్లు, స్వర్ణ, శృతి తదితరులు పాల్గొన్నారు.

'కస్తూర్బా' ప్రత్యేకాధికారిణి బదిలీ

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారిణి(స్పెషల్ ఆఫీసర్) వీణ శుక్రవారం బదిలీ అయ్యారు. వీణ సుమారు పదేళ్లపాటు పాఠశాలలో ప్రత్యేకాధికారిణిగా కొనసాగారు. ప్రత్యేకాధికారిణి వీణను శుక్రవారం ఎల్లారెడ్డి పాఠశాలకు బదిలీ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆ స్థానంలో ఎవరినీ నియమించలేదు.

'కస్తూర్బా' తనిఖీ

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణంలోని కస్తూర్బా పాఠశాలను ఆర్డీవో మన్నె ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిపెడుతున్న బియ్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాశ్, ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ అంజన తదితరులున్నారు.

మహా కుంకుమార్చన పూజలు



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 108 కిలోల కుంకుమతో మహా కుంకుమార్చన పూజను వైభంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యం సంఘం ప్రతినిధులు భూమేష్‌గుప్తా, రాజేందర్, శ్రీనివాస్, శ్రీధర్‌గుప్తా పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థిని కుట్టిన పురుగు

భిక్కనూరు: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థికి పురుగు కుట్టింది. వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి గురుకులలో ఏడో తరగతి చదువుతున్న డి అక్షిత్ అనే విద్యార్థి మూత్ర విసర్జనకు బయటకు వచ్చినప్పుడు గుర్తుతెలియని పురుగు కుట్టింది. దీంతో విద్యార్థి బిగ్గరగా ఏడవడంతో గమనించిన సిబ్బంది వెంటనే కామారెడ్డి ఆస్పత్రికి తరలించారు. విద్యార్థి ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



సంగంలో నీటి కుండీలను ఖాళీ చేయిస్తున్న ఆరోగ్య సిబ్బంది



బంజపల్లిలో దోమల మందు స్ప్రే చేయిస్తున్న అధికారులు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ ఆయేషా రఫత్ అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడేలో భాగంగా సంగంలో ప్రతి ఇంటికి తిరుగుతూ నిల్వ నీరు ఉన్న ప్రదేశాలను ఖాళీ చేయించారు. ఎంపీవో రాము, డీఎంవో స్టాఫ్ శివయ్య, హెల్త్ సూపర్‌వైజర్ సుశీల, జీపీ కార్యదర్శి అనిల్, ఏఎన్‌ఎం శ్రావణి శాంతి తదితరులున్నారు.

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ ప్రవీణ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ నీటి కుళాయిలను పరిశీలించారు. ఏఎన్‌ఎంలు చంద్రకళ, సంకీ, ఆశ కామేశ్వరి తదితరులున్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : వర్షాలు కురుస్తుండటంతో పరిసరాల పరిశుభ్రతతో పాటు సంపూర్ణ పారిశుధ్య పనులపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్ జీపీ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బంజపల్లి, ఆరేడ్ గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు, వనమహోత్సవం పనలను పరిశీలించారు. ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో యాదగిరి, ఏపీవో శ్రీనివాస్, జీపీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



పిట్లంలో..



హన్మాజీపేట్‌లో..

రాజంపేట : గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుండారం పల్లె దవాఖాన వైద్యుడు వినయ్ అన్నారు. జీపీ కార్యదర్శి శ్రీనివాస్ ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : వర్షాకాలంలో సీజన్ వ్యాధులు సోకకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ పీడీ, మండల ప్రత్యేకాధికారి బావయ్య అన్నారు. శుక్రవారం పోతంగల్ ఖుర్దు, రాంపూర్ గడ్డ తండా గ్రామాలను సందర్శించారు. పోతంగల్ ఖుర్దులో మొక్కలు నాటారు. ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో రాజ్‌కిరణ్ రెడ్డి ఉన్నారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యకాంత్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనిలో డ్రై డే నిర్వహించారు. కార్యదర్శి శ్రీను, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీటీచర్లు తదితరులున్నారు.

బాన్సువాడ రూరల్ : ఇంటి పరిసరాల్లో నిల్వనీటిని పారబోయాలని హన్మాజీపేట్ జీపీ కార్యదర్శి రాజేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు.



గుండారంలో..



రాంపూర్ గడ్డ తండాలో..



పెద్దకొడప్‌గల్‌లో..

మెనూ ప్రకారం భోజనం అందించాలి





ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ప్రత్యేకాధికారి దయానంద్, తాడ్వాయిలో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : గిరిజన గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందివ్వాలని మండల ప్రత్యేక అధికారి దయానంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థుల హాజరు పట్టికను, నిల్వ సరుకులకు రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఏఎన్‌ఎం అంజని, వెంకట లక్ష్మి, ఉన్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి రాజారాం అన్నారు. ఆయన శుక్రంవారం ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీతో కలసి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టకపోతే చర్యలుంటాయన్నారు. నందివాడ, పల్లెగడ్డతండాలో పర్యటించారు. ఎంపీడీవో సయ్యద్ సాజీద్‌అలీ, ప్రిన్స్‌పల్ రాణి, ఏపీఎం రవీందర్, ఏపీవో మల్లేశ్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



మర్కల్‌లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



బోర్లంలో..

జిల్లాలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా టీచర్లు పాఠశాలలకు చేసిన సేవలను కొనియాడారు.



మాచారెడ్డిలో..



జంగంపల్లిలో..



దోమకొండలో..

స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి



ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

కామారెడ్డి టౌన్ : పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి శుక్రవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సుమారు రూ. 8 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ఫీజుల కోసం ఒత్తిళ్లకు గురి చేస్తున్నారని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షుడు సిహెచ్.మణికంఠ తదితరులున్నారు.

కాసుల బాల్‌రాజ్‌కు సన్మానం



బాన్సువాడ : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాసానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాగా, అక్కడ కాసుల బాల్‌రాజ్‌ను, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో మంత్రి సన్మానించారు.

ఒత్తిడి లేకుండా చదవాలి



కామారెడ్డి అర్బన్ : విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని మైనారిటీ గురుకుల జిల్లా అధికారి బషీర్ అన్నారు. కామారెడ్డి తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాల ఫస్టియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండీ ఇంతియాజ్ అలీ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి



మద్నూర్(జుక్కల్) : అంగన్‌వాడీలోని చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని మద్నూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో సునంద సూచించారు. డోంగ్లీ మండలంలోని చిన్న టాక్లీ, పెద్ద టాక్లీ, లింబూర్, సిర్‌పూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం సీడీపీవో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సవిత, హెల్పర్ ఉన్నారు.

ఎస్సైకి సన్మానం



మాచారెడ్డి : ఇటీవల విధుల్లో చేరిన మాచారెడ్డి ఎస్సై అనిల్‌ను శుక్రవారం కలిసిన బీజేపీ నాయ కులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు సురేష్,బాల్ చంద్రం,లక్ష్మీ నారాయణ, ఎల్లం,రఘు,కళ్యాణ్, రవి ఉన్నారు.

కేజ్‌వీల్‌తో రోడ్లపైకి రావొద్దు



రాజంపేట : కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్‌ను రోడ్డు పైకి తీసుకురావద్దని రాజంపేట ఎస్సై సంపత్ సూచించారు. రాజంపేట లోని సాయిబాబా ఆలయ ప్రాంతంలోని ప్రజలకు పలు అంశాలపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై గంగారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ రమేశ్, సిబ్బంది శ్రీనివాస్, రాజేశ్ పాల్గొన్నారు.

ఆవుల మాయంపై ఫిర్యాదు



బాన్సువాడ : బీర్కూర్ హనుమాన్ ఆలయానికి సంబంధించిన ఆవులు మాయమయ్యాయని శుక్రవారం హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గుడికొండ లింగం మాట్లాడుతూ భక్తులు వదిలిన 9 ఆవులు, 5 చిన్న దూడలు కనిపించడం లేదన్నారు. ఆలయ కమిటీ సభ్యులు గంగారం, రాములు, రమేశ్, ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

ఎల్‌వోసీ అందజేత

ఎల్లారెడ్డి : మండలంలోని మాచాపూర్ గ్రామానికి చెందిన ఫైజాన్ అహ్మద్‌కు 75వేల ఎల్‌వోసీని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అందించినట్లు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం తెలిపారు. ఫైజాన్ అహ్మద్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు.

యువ క్రీడాకారుడికి ఆర్థికసాయం

ఎల్లారెడ్డి మండలంలోని సోమర్యాగడి తండాకు చెందిన యువ క్రీడాకారుడికి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆర్థికసాయం అందజేశారని తండావాసులు తెలిపారు. తండాకు చెందిన యువ క్రీడాకారుడు దశరథ్ నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడలకు ఎంపికైనట్లు వారు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ నవనిర్మాణ వి ద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు కొత్మీర్‌కార్ వినయ్ కుమార్ డి మాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

బాన్సువాడ రూరల్ : వర్షాకాలం వ్యాధులు విజృంభించే ప్రమాదం పొంచి ఉన్నందులు జీపీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని బాన్సువాడ ఆర్డీవో రాథోడ్ రమేష్ సూ చించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి హోదాలో సమీక్ష చేశారు.

వర్షాలు కురవాలని కప్పలకు పెళ్లి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : వర్షాకాలం ప్రారంభమై నెలలు గడుస్తున్నా వర్షాలు కురవకపోవడంతో ప్రజలు కప్పలకు పెళ్లి చేశారు. వర్షాలు కురవాలని రైతుల కష్టాలు తీరాలని పాటలు పాడుతూ గ్రామ వీధుల్లో తిరిగారు. పెళ్లి చేసిన కప్పలను కర్రలకు కట్టుకుని ఇంటింటికి తిరుగుతూ ఇంటి యజమానులు నీరు పోస్తూ కప్పల పెళ్లి వేడుకలో పాల్గొన్నారు.

బీసీ సదస్సును సక్సెస్ చేయాలి



దోమకొండ : ఈనెల 14వ తేదీన కామారెడ్డి కళాభారతిలో జరిగే బీసీ సదస్సును విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన సంఘం ప్రతినిధులతో కలిసి సదస్సు పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం గత ఎన్నికల్లో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చినందుకు ఇక్కడి నుంచే సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు అబ్రబోయిని స్వామి, సాంబ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌చారి, రజకసంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య తదితరులున్నారు.

సొసైటీ స్థలాన్ని కబ్జా నుంచి కాపాడండి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి సొసైటీకి సంబంధించిన స్థలం కబ్జాకు గురికాకుండా తగిన చర్యలను తీసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు సొసైటీ వైస్ చైర్మెన్ ప్రశాంత్‌గౌడ్, డైరెక్టర్లు గోపికృష్ణ, సుభేందర్‌రెడ్డిలు శుక్రవారం వినతిపత్రం అందించారు. సొసైటీకి లింగారెడ్డిపేట శివారులోని సర్వే నెంబర్ 695, 692లో 16 గుంటల స్థలం ఉన్నదని ఇట్టి స్థలం కబ్జాకు గురవుతోందన్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు సాయిబాబా, వినోద్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు చెన్న లక్ష్మణ్ తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం



భిక్కనూరు : మండల కేంద్రంలోని నగరేశ్వరాలయంలో ఉన్న శ్రీసంతోషి మాత ఆలయం వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ప్రపంచశాంతి కోసం హోమం నిర్వహించారు. వేద బ్రాహ్మణుడు నవీన్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి వార్షికోత్సవ పూజ జరిపించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రసాదం పంచారు. ఆర్యవైశ్యసంఘం గౌరవ అధ్యక్షుడు పబ్బ నాగరాజు, ప్రధానకార్యదర్శి గంగెళ్ల మదుసూదన్, కోశాధికారి కొడిప్యాక అంజనేయులు, ప్రతినిధులు చీకోటి నాగభూషణం, తాటికొండ కృష్ణమూర్తి తదితరులున్నారు.

మైసమ్మ ఆలయంలో పూజలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారం గ్రామంలో గల కొచ్చెరి మైసమ్మ ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి కొబ్బరి కాయలతో, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

బోనాల ఊరేగింపు



మాచారెడ్డి:మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో శుక్రవారం మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాలను ఊరేగించారు. ఇంటికో బోనం చొప్పున అలంకరించి ఊరేగింపు నిర్వహించిన అనంతరం మార్కండేయునికి మొక్కులు సమర్పించారు.

లచ్చన్‌లో..



మద్నూర్(జుక్కల్) : మండలంలోని లచ్చన్‌లో శుక్రవారం మహిళలు గ్రామ దేవతలకు బోనాల పండుగ నిర్వహించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి పాడి పంటలు చల్లగా ఉండాలని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఎర్రారంలో హెల్త్‌క్యాంప్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని జలాల్‌పూర్ జీపీ పరిధిలో ఎర్రారంలో శుక్రవారం పల్లె దవాఖానా సిబ్బంది హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెదవాఖానా ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ జ్యోతి గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

దుస్తుల పంపిణీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఎచ్‌ఎం పద్మజ, మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం

రామారెడ్డి : రామారెడ్డిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వహించిన నరేష్ బదిలీపై వెళ్తుండడంతో శుక్రవారం రామారెడ్డి గ్రామస్తులు పలువురు మేనేజర్ నరేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పడిగెల శ్రీనివాస్‌గుప్తా, రుచి రాజిరెడ్డి, కందూరి పెద్ద లింబాద్రి పాల్గొన్నారు.

చైర్మన్ ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు

లింగంపేట(ఎల్లారెడ్డి): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎంపికై శుక్రవారం బాధ్యతలు స్వీకరిస్తున్న నాగరిగారి ప్రీతం ప్రమాణ స్వీకారానికి లింగంపేట మండల కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహరావు ఆధ్వర్యంలో లింగంపేట మండల ఎస్సీ విభాగం అధ్యక్షుడు కోలగారి రాజు తదితరులున్నారు.

స.హ.చట్టంపై అవగాహన ఉండాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : స.హ.చట్టంపై ప్రతి విద్యార్థి కనీస అవగాహన కలిగి ఉండాలని సంస్థ పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ సలీం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో స.హ.చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతినిధులు సాదిక్ అలీ, ప్రిన్సిపాల్ అజ్మల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడీని అరికట్టాలి

ఎల్లారెడ్డి : సబ్‌స్టేషన్లలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగుల శ్రమదోపిడీని అరికట్టాలని విద్యుత్ శాఖ హెచ్ 82 ఉద్యోగుల సంఘం నాయకులు హరికృష్ణ, విజయ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్లలో ఆర్టిసన్ ఉద్యోగులు నెలకు 240 గంటలు పనిచేయాల్సి ఉండగా అధికారులు నెలకు 360 గంటలు పనిచేయిస్తూ శ్రమదోపిడీ చేస్తున్నారన్నారు.

ఇంటింటికి మొక్కల పంపిణీ

బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లం గ్రామంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శి సాయికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు.

పాఠశాలలో గోరింటాకు సంబురాలు

మాచారెడ్డి : మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో పీడీ సంధ్య ఆధ్వర్యంలో శుక్రవారం గోరింటాకు సంబురాలు నిర్వహించారు. ఆషాఢమాసంలో చర్మ సంబంధిత వ్యాధులు రాకుండా గోరింటాకు అలంకరించుకుంటారన్నారు. టీచర్లు సంతోషి,చంద్రకళ, స్వరూపరాణి ఉన్నారు.

